ఆధార్ అప్డేట్ చేస్తున్న ఆపరేటర్

గోల్నాక మార్కెట్‌లో ఆధార్ కేంద్రం

అంబర్‌పేట, మార్చి 13 : నల్లకుంట డివిజన్ గోల్నాక కూరగాయల మార్కెట్‌లోని ముంతాజ్ హైస్కూల్‌లో బుధవారం ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చి ఆధార్‌లో దొర్లిన తప్పులను సరిచేసుకున్నారు. వారం రోజులపాటు ఈ కేంద్రాన్ని కొనసాగిస్తునట్లు తెలిపారు.

మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

● ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ మాదిగ

అంబర్‌పేట, మార్చి 13 : రాష్ట్రంలోని మాదిగలకు మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈరెంటి విజయ్ మాదిగ అన్నారు. మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మాల, మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్‌మాదిగ అన్నారు. ఈ మేరకు బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. – కవాడిగూడ, మార్చి 13

వంజరి కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ వంజరి సేవాసంఘం ప్రతినిధులు

గోల్నాక, మార్చి 13 : తెలంగాణ ప్రభుత్వం వంజరి కులస్తులకు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర కమిటీ తెలిపింది. బుధవారం అంబర్ పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకర నారాయణ, ప్రధాన కార్యదర్శి ధాత్రిక ధర్మరాజు, అఖిల భారత వంజరి సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సాల్వేర్ కృష్ణ, ఉద్యోగుల సంఘం నాయకుడు కాలేరు సురేశ్, ఉపాధ్యక్షుడు ఎ. హరినాథ్, పోత్నకు అంజయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 14 సీట్లు ఖాయం

● ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

● పేదలకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్ చౌరస్తాలో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ/ చిక్కడపల్లి, మార్చి 13: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 10 నుంచి 14 సీట్లు గెలువడం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు బుధవారం ముషీరాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డి. శివముదిరాజ్ ఆధ్వర్యంలో భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గాంధీనగర్‌లో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు తినిపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్, ముఠా నరేశ్, శ్రీకాంత్,శ్రీనివాస్‌గుప్తా, మాచర్ల పద్మజ, పాశం రవి, ఎస్టీ ప్రేమ్, సుధాకర్, ఆనంద్‌కుమార్, రచ్చ సరేశ్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ..

చిక్కడపల్లి, మార్చి 13 : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం బాపునగర్‌లో రూ.5.5 లక్షలతో మంచినీటి పైప్‌లైన్, ఎల్లయ్య బస్తీలో రూ. 2లక్షల వ్యయంతో నూతన సీవరేజీ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్పొరేటర్ పావని, పార్టీ నాయకుడు ముఠా జయసింహ, వాటర్ వర్క్స్‌మెనేజర్ కృష్ణమోహన్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్, ముఠా నరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాపునగర్‌లో తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

అభివాదం చేస్తున్న కృష్ణమోహన్‌రావు, కోదండరామ్ తదితరులు

కుల సర్వేకు ఉత్తర్వులు జారీచేయాలి

కాచిగూడ, మార్చి 13: రాష్ట్రం వ్యాప్తంగా ప్రభుత్వం చేయబోయే కుల సర్వే కార్యాచరణకు మార్గదర్శకాలతో పాటు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని అఖిల పక్ష కుల సంఘాలు కోరాయి. పార్లమెంట్ ఎన్నికల ముందే ఉత్తర్వులను విడుదల చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, తెలంగాణ బీసీ జన జాగృతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అఖిల పక్ష కుల సంఘాల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు మురళి మనోహర్, సుదర్శన్‌రావు, సత్యనారాయణ, ప్రభంజన్‌కుమార్,భాగయ్యతో పాటు మురళీకృష్ణ, అచ్చిని రమేశ్, ఎం.నర్సింగ్‌రావు, ప్రొఫెసర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, న్యాయవాదులు, వైద్యులు పాల్గొన్నారు.

నానల్‌నగర్‌లో పార్కు అభివృద్ధి పనులు

నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంట పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పార్కు సుందరీకరణ, క్రీడాపరికరాల ఏర్పాట్లను నాణ్యతతో చేపట్టాలని ఎండీ నసీరుద్దీన్ సూచించారు. – మెహిదీపట్నం మార్చి 13

మహిళా ప్రమఖులకు పురస్కారాల ప్రదానం

ముషీరాబాద్, మార్చి 13: జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో పలువురు మహిళా ప్రముఖులకు నవరత్న మహిళా పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. మహిళా దినోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి, ప్రొఫెసర్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు పురస్కారాలను అందజేశారు. లయన్ రామచంద్రరావు, కె.విజయలక్ష్మి, రాధాకృష్ణ, లక్ష్మీశ్రీనివాస్, జయంతిరెడ్డి, వసంతరాయలు, ఫౌండేషన్ చైర్మన్ గుదిబంది వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురస్కారగ్రహీతలతో లయన్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

కాచిగూడ,మార్చి 13: క్యాబినేట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఏర్పాటు 40 లక్షల మంది పద్మశాలీలకు భరోసా అని అన్నారు. అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న పద్మశాలీల కోసం కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న పద్మశాలీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

'మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి'

గోల్నాక మారుతీనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 13 : నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి డివిజన్ల వ్యాప్తంగా విస్తృత పాదయాత్రలు చేపడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ మారుతీనగర్‌లో పలు శాఖల అధికారులతో కలసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్లతో పాటు పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే డ్రైనేజీ సమస్యతో పాటు సరిపడా తాగునీటి సరఫరా చేయాలని, రహదారులకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జీహెచ్ఎంసీ అధికారి తిరుపతితో పాటు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాలేరును కలిసిన రత్నానగర్ బస్తీ నూతన కమిటీ

అంబర్‌పేట, మార్చి 13 నల్లకుంట డివిజన్ రత్నానగర్ బస్తీ వెల్ఫేర్ నూతన కమిటీ బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు ఎం.బి.కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాముయాదవ్, ప్రధాన కార్యదర్శి పింజరి నర్సింగ్‌రావు, సంయుక్త కార్యదర్శి వీరయ్యగౌడ్, కోశాధికారి పి.వెంకటేశ్ ఉన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు సహకరించండి

సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అపర్ణ, ఏఈఆర్‌వో మారుతిదివాకర్

అంబర్‌పేట, మార్చి 13 : రాబోవు లోక్‌సభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అపర్ణ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని అంబర్‌పేట సర్కిల్ కార్యాలయంలో ఆమె అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వో మారుతి దివాకర్, బీజేపీ నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్‌రావు, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రల పరిరక్షణకు పటిష్ట చర్యలు

మెహిదీపట్నం మార్చి 13 : శాంతి భద్రల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపడతానని ఇన్‌స్పెక్టర్ జి.గోవర్ధనగిరి అన్నారు. మాసాబ్ ట్యాంక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే అన్నీ వర్గాల వారికి సత్వర న్యాయం జరిగేల చర్యలు చేపడతానని ఆయన తెలిపారు. శాంతి, భద్రతల పరిరక్షణకు పజలు సహకరించాలని అన్నారు.

మహిళా ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

అవార్డు గ్రహీతలతో డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

రవీంద్రభారతి, మార్చి13 : మెగాసీటీ నవకళా వేదిక, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మహిళా ఎక్సలెన్సీ అవార్డులు-2024 ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు విచ్చేసి వివిధ రంగాలలో సేవలందించిన మహిళా మణులకు ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానం చేశారు. డాక్టర్ ప్రతిభాలక్ష్మి, డా.శోభాదేవి, అడ్వకేట్ డిఎల్ పాండు తదితరులు అవార్డులు అందుకున్నారు. నిర్వాహకుడు మల్లికార్జున్‌రావు ఉన్నారు.

ధూమపాన రహిత సమాజం కోసం కృషి చేయాలి

డాక్టర్ కార్తీక్‌ను సన్మానిస్తున్న సిటిజెన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్

అబిడ్స్, మార్చి 13. ధూమపానంతో క్యాన్సర్, గుండె వ్యాధులు వస్తాయని, ధూమపాన రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ప్రభుత్వ చెస్ట్ దవాఖాన శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ వి. కార్తీక్ అన్నారు. బుధవారం తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ధూమపాన వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీతో పాటు ధూమపానం వల్ల వచ్చే అనర్థాలపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యావేత్త షరీఫ్, తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, ప్రిన్సిపాల్ వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి

సదస్సులో చంద్రకుమార్ తదితరులు

చిక్కడపల్లి, మార్చి13 : రాష్ట్రంలో గృహ కార్మికులు కోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువరు వక్తలు అన్నారు. మోంట్ ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్, తెలంగాణ రాష్ట్రం గృహకార్మికుల యూనియన్(జీయూటీఎస్), హైదరాబాద్ గార్బేజ్ కలెక్టర్స్ కలెక్టివ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా గృహ కార్మికులు, చెత్త సేకరించే కార్మికుల సమస్యలపై సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ విచ్చేసి మాట్లాడుతూ అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ గృహ కార్మికులు, చెత్త సేకరించే మహిళా కార్మికులకు ప్రాతినిధ్య వహించే యూనియన్లు కన్పించడం లేదని తెలిపారు. వీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరామ్, పీఓడబ్ల్యూ నాయకులు రావు సంధ్య ఖలీదా పర్వీన్, డాక్టర్ వనమాల, అంబికా, దీపక్, కల్పన, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జింఖానా గ్రౌండ్‌లో ఆటల పోటీలు

ఖేలో తెలంగాణ-జీతో తెలంగాణ పేరుతో జింఖానా గ్రౌండ్‌లో నేడు మహిళా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడోత్సవాల వాల్ పోస్టర్‌ను బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, నల్లకుంట కార్పొరేటర్ అమృత బుధవఅవిష్కరించారు. – కాచిగూడ, మార్చి 13

వ్యక్తి అదృశ్యం

ఉల్లంపార్తి దేముడు

కవాడిగూడ, మార్చి 13: బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన దోమలగూడ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. దోమలగూడ ఎస్ఐ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... దోమలగూడకు చెందిన ఉల్లంపార్తి దేముడు (39) గత డిసెంబర్ 23న 2.5 గంటలకు తన టీఎస్ ఏ9ఎఫ్ క్యూ 4773 గ్లామర్ బైక్‌పై ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లాడు, ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో తండ్రి చిలుకు బుధవారం దోమలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

అశోక్ ఆమరణ నిరాహార దీక్ష

● ఉస్మానియాకు తరలింపు

సుల్తాన్‌బజార్,మార్చి 13. మెగా డీఎస్సీ, ఉద్యోగ నోటిఫికేషన్లను కోరుతూ నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక అకాడమీ చైర్మన్ అశోక్‌ను పోలీసులతో మంగళవారం అర్ధరాత్రి ఉస్మానియాకు వైద్య చికిత్సల నిమిత్తం తరలించారు. అశోక్ అస్వస్థతకు గురికావడంతో ఎమెర్జెన్సీ వార్డులో ఉంచి ఫ్లూయిడ్స్,వైద్య సేవలను అందించిన అనంతరం కులీ కుతుబ్‌షా బ్లాక్ నాల్గవ అంతస్తులోని ఎంఎం-4 వార్డులోకి మార్చారు. కాగా ఉదయం అశోక్ ఆరోగ్యం కుదుట పడిందని వైద్యులు తెలిపారు.

జనగణనతో కులగణన చేపట్టాలి : ఆర్. కృష్ణయ్య

బీసీ న్యాయ యాత్రలో పాల్గొన్న ఆర్. కృష్ణయ్య, వి.హనుమంతరావు తదితరులు

ముషీరాబాద్, మార్చి 13: దేశవ్యాప్త చేపట్టనున్న జనగణనతోపాటు కులగణన చేపట్టి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. యాభై శాతానికిపైగా ఉన్న బడుగులకు న్యాయమైన వాటా ఇవ్వడంలో కేంద్రానికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్ నుంచి గన్‌పార్కు వరకు చేపట్టిన బీసీ న్యాయయాత్రను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కేంద్రానికి బీసీల పట్ల ఏ మాత్రం ప్రేమ ఉన్నా కులగణన చేపట్టి వెనకబడిన వర్గాలకు యాభై శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలు విద్యా, ఉద్యోగ, చట్ట సభల్లో సముచిత స్థానం దక్కాలంటే కులగణన ఒక్కటే మార్గమని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీల పట్ల స్పష్టమైన వైఖరి వెల్లడించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు భరత్‌కుమార్ అధ్యక్షత వహించారు.

రంజాన్‌లో వ్యాపారులకు ఇబ్బందులు కల్గించవద్దు

మెహిదీపట్నం మార్చి 13 : రంజాన్‌లో చిరు వ్యాపారులకు ఇబ్బందులు కల్గించవద్దంటూ ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేలు పోలీస్ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ సూచనలతో ఎమ్మెల్యేలు కౌసర్‌మొహినుద్దీన్, జాఫర్ హుస్సేన్ మెరాజ్, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ ముబిన్, ఎమ్మెల్సీలు రహమత్ బేగ్, అఫండీలు మూడు కమిషనరేట్ల కమిషనర్లను కలిసి చర్చించారు. రాత్రి వేళల్లో దుకాణాలను మూసివేయించడం వల్ల రంజాన్‌లో ప్రజలకు ఇబ్బందులు కల్గుతాయని పోలీస్ ఉన్నతాధికారులు వెసులుబాటు కల్పించాలని వారు పేర్కొన్నారు.

క్షీరాభిషేకం

తెలంగాణ రాష్ట్రంలో 16 కులాలకు సీఎం కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడం, అందులో ఎరుకల సంఘానికి కార్పొరేషన్ వేయడంతో బుధవారం ఏకలవ్య ఎరుకల సంఘం నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఏకలవ్య ఎరుకల సంఘం నాయకులు కూరాకుల కృష్ణ, సుల్తాన్ యాదగిరి, బుడ్డ సత్యనారాయణ, చల్ల రమేశ్, రఘు, సాయి, నర్సింహం, మల్లికార్జున్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం మార్చి 13

మహోన్నత కవి సత్యనారాయణ శాస్త్రి

ముషీరాబాద్, మార్చి 13:చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా బుధవారం ప్రముఖ రచయిత, కవి మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి సంస్మరణ స జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆయాచితం శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని సత్యనారాయణ శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్త వడ్డేపల్లి కృష్ణ, లక్కరాజు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మేరు కులానికి కార్పొరేషన్ ప్రకటించడం హర్షణీయం

గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

అబిడ్స్,మార్చి 13 : మేరు కులానికి కార్పొరేషన్ ప్రకటించడం హర్షణీయమని రాష్ట్ర మేరు యువజన సంఘం అధ్యక్షుడు పొల్కం శ్రీనివాస్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ.. టైలర్‌గా, దర్జీగా జీవనోపాధి సాగిస్తున్న మేరు కులస్తులను గుర్తించి మేరు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల సీఎం రేవంత్‌కు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిమూలం శంకర్, గంగాపురం దశరథ్, పొల్కం వినయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం

సుల్తాన్‌బజార్, మార్చి 13: కోవిడ్ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్‌లు చేసిన సేవలు మరువలేని వని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం కింగ్‌కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా దవాఖానలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎస్ మూర్తి ఆధ్వర్యం లో జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున్, ల్యాబ్‌టెక్నీషి యన్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ఎస్ మూర్తి, టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ఎంవీ నరసింహారెడ్డి, దవాఖాన సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ సాధన తదితరులు పాల్గొన్నా రు. ఈ సంధర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ల్యాబ్ టెక్నీషియన్లను సన్మానించారు.

రేషన్ కిట్ల పంపిణీ

రంజాన్ మాసంలో పుణ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఎంఐఎం ఎమ్మెల్సీ ఎంఎ రహమత్ బేగ్ అన్నారు. బుధవారం ముస్లింలకు రంజాన్ మాసం పురస్కరించుకుని రేషన్ కిట్లను పంపిణీ చేశారు. – మెహిదీపట్నం మార్చి 13

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము

శ్రీనివాసపురం, చిక్కడపల్లి, హైదరాబాద్, సెల్ నం. 9849601680

ప్రకటన

ఆర్.సి.నం. 29/ఎస్.వి.ఎస్.డి/2024 తేది: 13-03-2024

దేవస్థానమునకు చెందిన ఈ క్రింద పేర్కొన్న సీల్డ్ టెండర్/ బహిరంగ వేలము ద్వారా తేదీ 20-03-2024 మ.12.00 గం.లకు దేవస్థాన కార్యాలయంలో కోట్ చేసిన లైసెన్స్ దారులు/ టెండర్ దారులకు తేది: 01-04-2024 నుండి 31-03-